## డిక్లరేషన్ ఫాం అందుకున్న ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు, జూన్ 4, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి గెలుపొందిన బీజేపీ నేత ఆదినారాయణరెడ్డికి అధికారులు డిక్లరేషన్ ఫారం అందజేశారు. వైసీపీ అభ్యర్థి సుధీర్‌రెడ్డిపై 17191 ఓట్ల భారీ మెజార్టీతో ఆదినారాయణరెడ్డి గెలుపొందారు. కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన అఖండ మెజార్టీని సాధించారు. కడప కౌంటింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారి ఆయన డిక్లరేషన్ ఫారం




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


## వైసీపీ కంచుకోటలో టీడీపీ విజయం

కడప వైద్యవిభాగం, జూన్ 4, ప్రభాతవార్త: వైసీపీ కంచు కోట కడప జిల్లాలో టీడీపీ జెండా ఎగిరింది. కడప అసెంబ్లీ స్థానం నుంచి రెడ్డప్పగారి మాధవిరెడ్డి గెలుపొందారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను 16వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఓడించి మాధవి గెలుపొందడం విశేషం. ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదన్ నుంచి మాధవిరెడ్డి డిక్లరేషన్ ఫారాన్ని అందుకున్నారు.





## 61687 ఓట్లతో

# వైఎస్ జగన్ గెలుపు

### - గతం కంటే 28423 ఓట్లు తగ్గిన మెజార్టీ

### - 22 రౌండ్లలోనూ వైఎస్ఆర్‌సీపీకి ఆధిక్యం

పులివెందుల, జూన్ 4, ప్రభాతవార్త :



2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సమీప తెదేపా అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథరెడ్డిపై 61687 ఓట్లతో విజయం సాధించారు. 2019 ఎన్నికలలో 90110ఓట్లు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రాగా ఈ ఎన్నికల్లో దాదాపు 28423 ఓట్ల మెజార్టీ తగ్గించడంలో బీటెక్ రవి సఫలీకృతమయ్యారు. పులివెందుల అసెంబ్లీకి సంబంధించి మొత్తం 22 రౌండ్లు ఉండగా అన ఇన రౌండ్లలో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధిపత్యం కనపరిచారు. - రౌండు వారిగా ఫలితాలు ఇలా ః మొదటి రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4434, కూటమికి 2546 రాగా వైఎస్ఆర్‌సీపీకి 1888 ఆధిక్యత సాధించింది. రెండో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 5845, కూటమికి 2558 రాగా వైఎస్ఆర్‌సీపీకి 3287 ఓట్లు ఆధిక్యత వచ్చింది. మూడో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 5044, కూటమికి 2053 రాగా వైఎస్ఆర్‌సీపీకి 2991 ఆధిక్యత వచ్చింది. నాలుగో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 6257, కూటమికి 1802 రాగా వైఎస్ఆర్‌సీపీకి 4455 ఆధిక్యత వచ్చింది. ఐదో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 7092, కూటమికి 2447 రాగా వైఎస్ఆర్‌సీపీకి 4645 ఆధిక్యత వచ్చింది. ఆరో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 6292, కూటమికి 2266 రాగా వైఎస్ఆర్‌సీపీకి 4026 ఆధిక్యత వచ్చింది. ఏడో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 5602, కూటమికి 2324 రాగా వైఎస్ఆర్‌సీపీకి 3278 ఓట్ల ఆధిక్యత వచ్చింది. ఎనిమిదో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 6198, కూటమికి 2395 రాగా వైఎస్ఆర్‌సీపీకి 3803 ఆధిక్యత వచ్చింది. తొమ్మిదో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 6399, కూటమికి 2236 రాగా వైఎస్ఆర్‌సీపీకి 4163 ఆధిక్యత వచ్చింది. పదో రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 7087, కూటమికి 2280 రాగా వైఎస్ఆర్‌సీపీకి 4807 ఆధిక్యత వచ్చింది. 11వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 5419, కూటమికి 2735 రాగా వైఎస్ఆర్‌సీపీకి 2684 ఆధిక్యత వచ్చింది. 12వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 5450, కూటమికి 3487 రాగా వైఎస్ఆర్‌సీపీకి 1963 ఆధిక్యత వచ్చింది. 13వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4614, కూటమికి 2954 రాగా వైఎస్ఆర్‌సీపీకి 1660 ఆధిక్యత వచ్చింది. 14వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4711 కూటమికి 2708 రాగా వైఎస్ఆర్‌సీపీకి 2003 ఆధిక్యత వచ్చింది. 15వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4530, కూటమికి 2478 రాగా వైఎస్ఆర్‌సీపీకి 2052 ఆధిక్యత వచ్చింది. 16వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 5136, కూటమికి 2507 రాగా వైఎస్ఆర్‌సీపీకి 2629 ఆధిక్యత వచ్చింది. 17వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4543, కూటమికి 2406 రాగా వైఎస్ఆర్‌సీపీకి 2497 ఆధిక్యత వచ్చింది. 18వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4479, కూటమికి 2513 రాగా వైఎస్ఆర్‌సీపీకి 1966 ఆధిక్యత వచ్చింది. 19వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4312, కూటమికి 2089 రాగా వైఎస్ఆర్‌సీపీకి 2223 ఆధిక్యత వచ్చింది. 20వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 4434, కూటమికి 2546 రాగా వైఎస్ఆర్‌సీపీకి 1888 ఆధిక్యత వచ్చింది. 21వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 3905, కూటమికి 2093 రాగా వైఎస్ఆర్‌సీపీకి 1002 ఆధిక్యత వచ్చింది. 22వ రౌండ్‌లో వైఎస్ఆర్‌సీపీకి 2094, కూటమికి 1352 రాగా వైఎస్ఆర్‌సీపీకి 742ఓట్ల ఆధిక్యత వచ్చింది. పోస్టల్ బ్యాలెట్‌లో వైఎస్ఆర్‌సీపీకి 427, కూటమికి 212 రాగా వైఎస్ఆర్‌సీపీకి 215 ఓట్ల ఆధిక్యత వచ్చింది. దీంతో ప్రతి రౌండ్‌లోను వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధిక్యత సాధించి విజయం సాధించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి 116315 ఓట్లు రాగా కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి 54628 ఓట్లు వచ్చాయి. .అలాగే కాంగ్రెస్ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డికి 10083 ఓట్లు సాధించి తృతీయస్థానంలో నిలిచి భళా అనిపించారు. మొత్తానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆధిక్యత తగ్గింది తెదేపా అభ్యర్థి బీటెక్ రవి చరిత్ర సాధించారు.

## డిక్లరేషన్ ఫారం అందుకన్న పుట్టా,




మైదుకూరు జూన్ 4, ప్రభాతవార్త :

2024 సార్వత్రిక ఎన్నికలలో ఎన్డియె కూటమి తరుపున మైదుకూరు ఎమ్మెల్యేఅభ్యర్థిగా 20వేల పైచిలుకు మెజారిటీ ఒట్లతో గెలుపొందిన పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం మైదుకూరు ఎన్నికల అధికారి చంద్రమోహన్ చేతుల మీదుగా తమ డిక్లరేషన్ పత్రాన్ని అందుకున్నారు. అలాగే నాగేలుపుకు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ది చెస్తానని తెలిపారు. అనంతరం ఆయన తన కార్యకర్తలతో కలిసి భారీ ఊరేగింపుగా, భాణసంచ కాల్చుతూ ప్రొద్దుటూరు లోని తన నివాసానికి బయలు దేరి వెళ్లారు.

## రాయచోటి రాముడిదే...

రాయచోట

ఎట్టకేలకు రాయచోటి రాముడినే వరించి ది మంగళవారం వెలువడిన ఫలితాలలో రాముడు ఘనవిజయం సాధించాడు వైసీపీ కంచు కోటను బద్ధలుకొట్టి టీడీపీ జండా ఎగుర వేశాడు 4 సార్లు గెలిచిన శ్రీకాంత్ రెడ్డి ని మట్టకరిపించాడు ఎవ్వరు ఊహించని విదంగా విజయం సొంతం చేసుకున్నాడు మండిపల్లి కుటుంబాన్ని రాజకీయ చిత్రపటం పై నిలిపాడు ఇక్కడ టీడీపీ గెలవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర గా చర్చ జరుగుతోంది 2004 తరువాత రాముడు గెలిచి టీడీపీ కి కొత్త జవాసంత్వాలు తెచ్చాడు తన గెలుపు కు సహకరించిన ప్రతిఒక్కరికి రాముడు ధన్యవాదాలు తెలిపాడు



# జగన్ కోటను

# బద్దలు కొట్టిన కూటమి

- జగన్ కోటను బద్దలు కొట్టిన కూటమి
- కడప, రాజంపేట ఎంపీ స్థానాలు గెలిచినా...
- 9 నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థుల గెలుపు..!!
- కడప ,కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు తెలుగుదేశం కైవసం..
- జమ్మలమడుగులో వికసించిన కమలం
- పులివెందుల, బద్వేలు విజయంతో పరువు దక్కించుకున్న వైసిపి..
- రైల్వే కోడూరులో జనసేన విజయకేతనం
- రాయచోటి ,పీలేరు ,మదనపల్లె లో తెలుగుదేశం విజయం..

ఉమ్మడి కడప జిల్లాలో జగన్ కోటను కూటమి బద్దలు కొట్టింది. ప్రజల్లో మార్పు వస్తే ఓటమి ఎంత దారుణంగా ఉంటుందో సొంత జిల్లాలోనే జగన్ కు అర్థమయ్యేలా చేసారు. ప్రజా వ్యతిరేకత వైసిపి వైసిపి అభ్యర్థులను చిత్తుగా ఓడించింది. ఓ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ఓటుకు 5000 ఇచ్చి మహిళా ఓటర్లకు ముక్కుపుడక ఇచ్చినా చిత్తుగా ఓడిపోయారు అంటే ప్రజలు ఎంత ఛీ కొట్టారో అర్థం చేసుకోవచ్చు. అధికారంలో ఉన్నామని విర్రవీగిన కొందరు నేతలకు ఓడించి వాత పెట్టారు. సాక్షాత్తు జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గం లోని గత ఎన్నికల పోలిస్తే 20 వేల కోట్ల మెజారిటీ తగ్గిందంటే ప్రజల్లో వ్యతిరేకత ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. కాదంటే అటు కడప ఇటు రాజంపేట పార్లమెంటు స్థానాల్లో వైసిపి గెలవడం ఆ పార్టీకి కొంత ఊరట నిచ్చే అంశం. కడప ,రాజంపేట రెండు పార్లమెంటు స్థానాలు చెమటోడ్చి వైసిపి గెలిచినా అసెంబ్లీ సిగ్మెట్లలో కూటమి అభ్యర్థులే గెలుపొందారు. మెజార్టీ స్థానాలు కూటమి గెల్చుకుంది. 1994 ఎన్నికల తర్వాత ఎక్కువ సీట్లు ఈ దఫా రావడం విశేషం. అలాగే జనసేన, బిజెపి ఖాతాలు తెరిచి కూటమిలో మరింత జోష్ నింపాయి.

రాజంపేట అర్బన్,జూన్ 4 ప్రభాతవార్త




























కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పులివెందుల, బద్వేలు నియోజకవర్గాలు మినహా మిగతా ఐదు స్థానాలలో విజయ దుందుభి మోగించారు. కడప,కమలాపురం, మైదుకూరు, పొద్దుటూరు అసెంబ్లీ సెగ్మెంట్లలో తెలుగుదేశం జెండా ఎగురవేశారు. కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా పై సంచలన విజయం నమోదు చేశారు. కమలాపురంలో తండ్రికి దక్కని విజయాన్ని పుత్తా నరసింహారెడ్డి తనయుడు చైతన్య రెడ్డి సీఎం జగన్ మేనమామ రవీంద్రారెడ్డిని మట్టికరించారు. మైదుకూరులో ఎట్టకేలకు పుట్టా సుధాకర్ యాదవ్ విజయ కేతనం ఎగురవేశారు. తిరుగులేని విజయాన్ని నమోదు చేశారు. వరదరాజు రెడ్డి ఆరోసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. తన ప్రత్యర్థి,వైసిపి అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి పై భారీ మెజారిటీతో గెలుపొందారు. మరోవైపు పోల్ మేనేజ్మెంట్ లో తనకు తిరుగులేదని మరోసారి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసినా మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సంచలన విజయాన్ని నమోదు చేశారు. జమ్మలమడుగులో తెలుగుదేశం అభ్యర్థి అయితే విజయం ఖాయమని ,బిజెపి గెలవడం కష్టమని కమలం గుర్తు ప్రజల్లోకి వెళ్లే లోపు ఎన్నికలు అయిపోతాయని వ్యాఖ్యానించిన వారే ఆదినారాయణ రెడ్డి గెలుపుతో ఖంగుతిన్నారు. ఇకపోతే కడప వైసిపి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, తెలుగుదేశం అభ్యర్థి భూపేష్ రెడ్డి నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్నారు. అవినాష్ కుఅవినాష్కు పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల 1.42 లక్షల ఓట్లు సాధించి చెమటలు పట్టించారు. ఇదిలా ఉండగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో కూడా సిట్టింగ్ ఎంపి మిథున్ రెడ్డి , రాజంపేట బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మధ్య హెూరాహెూరీ పోరు జరిగింది. ఈ విధంగా కిరణ్ కుమార్ రెడ్డి మిథున్ రెడ్డి పై కొన్ని నియోజకవర్గాలలో పలు రౌండ్లలో అధిక్యత సాధించారు. ఒక దశలో పుంగనూరులో మిథున్రెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. రైల్వే కోడూరు నియోజవర్గంలో మిథున్ రెడ్డి కంటే కిరణ్ కుమార్ రెడ్డికి ఎక్కువ ఓట్లు రావడం విశేషం. అయితే పీలేరులో ఊహించినట్లుగా ఆదిత్యత లభించలేదు. రాజంపేట,రాయచోటి నియోజకవర్గాలు మిథున్ కు పరువు నిలిపాయి. కాగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన రైల్వేకోడూరులో బోణి చేసింది. జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ భారీ మెజార్టీతో గెలుపొందారు. రాయచోటిలో చివరి రౌండ్ వరకు వైసిపి,టీడీపి అభ్యర్థుల మధ్య గెలుపు ఓటములు ఊగిసలాడాయి చివరి రౌండ్ లో టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంచలనం విజయం సాదించారు. మరోవైపు పీలేరులో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మరోవైపు పీలేరులో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మదనపల్లిలో షాజహాన్ బాషా షాజహాన్ భాషలు విజయ భేరి మోగించారు. పుంగనూరు,తంబళ్లపల్లె లో పెద్దిరెడ్డి సోదరులు రామచంద్ర రెడ్డి, ద్వరకనాథ్ రెడ్డి లు అష్టకష్టాలు పడి గట్టెక్కారు.

## ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా వరద ఘనవిజయం

### వరద విజయంతో సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు




## సజావుగా సాగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ

### - జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

రాయచోటి, జూన్ 4, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు సజావుగా సాగిందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అబ్జర్వర్ల సమక్షంలో కౌంటింగ్ సిబ్బందికి 3వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించిన అనంతరం కౌంటింగ్ మొదలుపెట్టారు. కౌంటింగ్ వివరాలను కౌంటింగ్ హాల్లో కూర్చున్న అభ్యర్థులతో పాటు ఏజెంట్లకు ఎప్పటికప్పుడు అక్కడే సమాచారం



# ఏపీలో చరిత్ర సృష్టించిన యన్‌డిప కూటమి

## : మండల టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి



వీరబల్లి,జూన్04, ప్రభాతవార్త :
రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యదిక సీట్లు గెలిచి చరిత్ర సృష్టించి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అలాగే వైసిపికి కనీసం ప్రతిపక్ష పార్టీ స్థానం కూడా లేకుండా ప్రజలు తీర్పు ఇచ్చారని వీరబల్లి మండల టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వీరబల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో స్థానిక టిడిపి నాయకులతో, కార్యకర్తలతో కలసి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను టీవీలో తిలకించారు. టిడిపి గెలుపు అనంతరం కేకు కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు జగన్‌మేహన్ రెడ్డికి బుద్ది చెప్పి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే కోరికతో వారే స్వయంగా ముందుకు వచ్చి స్వయంగా ఓట్లు వేసి అత్యధిక సీట్లను గెలిపించారన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఒక చరిత్రను తిరగరాశారన్నారు. ఊహించని రీతిలో ప్రజలు తీర్పు ఇచ్చారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయెత్సవం మరపురానిదన్నారు. ఈ అదేవిధంగా వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటిగుట్ల సురేంద్ర రెడ్డిరెడ్డెప్ప రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రషంలో టీడీపీ అఖండ విజయం

## - మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

రామాపురం, జూన్ 4, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించడంతో మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి నివాసంలో టీడీపీ శ్రేణులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో తెదేపా సాధించిన ప్రజా విజయమన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ అభ్యర్థి రామ్‌ప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుత్తా గెలుపుతో నాయకుల సంబరాలు



పెండ్లిమర్రి, జూన్ 4, ప్రభాతవార్త: మండలంలోని గ్రామ పంచాయతీల్లోని వెల్లటూరులో టీడీపీ మహిళా నాయకురాలు అంజలి, చెర్లోపల్లె పంచాయతీ సర్పంచ్ గంగిరెడ్డిల ఆధ్వర్యంలో చైతన్యరెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం సంబరాలు అంబరాన్ని అంటాయి. 24680 ఓట్ల మెజార్టీతో పుత్తా చైతన్యరెడ్డి గెలవడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆనందానికి అవధులు లేకుండా సంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా పేల్చి స్వీట్లు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు.

# టీడీపీ విజయవంతో తంబళ్లపల్లెలో సంబరాలు



తంబళ్లపల్లె, జూన్ 4, ప్రభాతవార్త: రాష్ట్రంలో తెదేపా కూటమి ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే తిరుగులేని మెజార్టీ సాధించడంతో మంగళవారం తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో క్రాస్ రోడ్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా పేల్చి తెదేపా, జనసేన, బీజేపీ ఉమ్మడి నాయకత్వాలు వర్ధిల్లాలి, కాబోయే సీఎం చంద్రబాబునాయుడు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో చంద్రబాబునాయుడు పాలనలో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన ఖాయమని ఈ అరాచక పాలనకు బుద్ధి చెప్పిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్దమ్మ, రామచంద్ర, చలపతి నాయుడు, గట్టుమీద శంకర్‌రెడ్డి, కన్నెమడుగు బాబు, సురేంద్ర కాలా నారాయణ, తెలుగు యువత నాయకులు గంగరాజు, నరసింహులు, మ్యూజికల్ శివ, దాదాం వడ్డిపల్లి సామిరెడ్డి, సుబ్రమణ్యం, సుధాకర్‌రెడ్డి, రాధాశెట్టి, ఎద్దులవారికోట మధుసూదన్, పీర్ల మాబు, జనసేన నరేందర్‌రెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో సమన్వయం పాటించండి

## - ఎస్సై శివకుమార్



తంబళ్లపల్లె, జూన్ 4, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని తంబళ్లపల్లె ఎస్సై శివకుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్నికల నిర్వహణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించారని భవిష్యత్తులోసైతం ఇలాంటి ఒరవడికి శ్రీకారం చుట్టాలన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని ఇది గ్రహించి రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి ఘర్షణ వాతావరణానికి తావివ్వకుండా ఉండాలని స్పష్టం చేశారు. జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఇది ప్రతి రాజకీయ నాయకుడు గమనించి ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి ఘర్షణలు, అల్లర్లు, రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయరాదని ఎలక్షన్ కోడ్‌అనుగుణంగా ప్రవర్తించి సహకరించాలని కోరారు

# వైకాపా నేత వాహనం పగలగొట్టిన ఆకతాయిలు



పులివెందుల, జూన్ 4, ప్రభాతవార్త ః వైఎస్ఆర్‌సీపీ నేత కంచర్ల వేణుగోపాల్‌రెడ్డి వాహనంపై ఆకతాయిలు రాళ్లు రువ్వి అద్దాలు పగలగొట్టారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని మారుతి బజారు వీధిలో నివాసం ఉంటున్న తొండూరు మండలం గోటూరు ఎంపీటీసీ వేణుగోపాల్‌రెడ్డికి చెందిన వాహనంపై రాళ్లతో దాడిచేసి అద్దాలు పగలగొట్టారు. వాహనంపై ఎవరు దాడి చేశారన్న విషయం తెలియాల్సి ఉంది.

# పల్లెలో టిడిపి శ్రేనుల్లో అంబరానంటిన సంభరాలు

లక్కిరెడ్డిపల్లె,జూన్ 4,ప్రభాతవార్త:రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంతో లక్కిరెడ్డిపల్లెలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు,నాయకులు మంగంల వరం స్థానిక మూడు రోడ్లు కూడలిలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆరీష్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చుతూ తెలుగుదేశం పార్టీలో కేక్ కట్చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం,బిజేపి,జనసేన పార్టీ కార్యకర్తలు అంబరానంటే సంభరాలు చేసుక మూడు రోడ్లు కూడలి నుంచి మిస్వా చర్చ్ వరకు ర్యాలీగా వెల్లి జై తెలుగుదేశం జై రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లె రామ్ ప్రసాదురెడ్డి మ ఓ నారా చంద్రబాబునాయుడు అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆరీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని కనీసం అసెంబ్లీ గేట్లు కూడా తొక్కకుండా కూటమి చేసిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ షఫీనాయక్,పక్కీరయ్య, భాస్కరెడ్డి,జయచంద్రారెడ్డి నసీరుద్దీన్,అమీర్,మసూర్,వెంకట్మరాజు ప్రసాదు,వెంకటేసు,చెల్లు శ్రీనివాసులు,అమీర్,ఏ టూ జడ్ విశ్వనాధ,మల్లికార్జున,మండరామాంజనేయులు, ఓమేశ్రెడ్డి,సుదర్శన్బాబు,కృష్ణగా షా యువకులు,
కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీతో గెలుపు



పీలేరు, జూన్ 04 ప్రభాతవార్తః గత 30 సంవత్సరాలుగా గెలవని తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుని పీలేరు నియోజకవర్గప్రజలు చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన పీలేరు పులి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి గారికి పీలేరు జనసైనికుల తరఫునహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ఆదేవదేవుని ఆశీర్వాదంతో కిషోర్‌కుమార్‌రెడ్డిగారు రాష్ట్ర మంత్రి వర్గంలో కూడా స్థానం సంపాదించుకోవాలని కోరుకుంటున్నామన్నారు. కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఒ

# కిషోర్‌కుమార్‌రెడ్డికి అడుగడుగునా నీరాజనాలు



పీలేరు, జూన్ 04 ప్రభాతవార్తః అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపుతో తన నివాసంకు చేరుకోగా కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచాలతో దద్దరిల్లిండంతో తెదేపా శ్రేణులు నినాదాలు హర్షద్వానాలతో మోతమోగించిన తెదేపా , బీజేపీ, జనసేన కార్యకర్తలు భారా కాన్వాయ్‌తో కౌంటింగ్ కేంద్రం నుంచి తన స్వగ్రామం నగిరిపల్లెకు చేరుకున్న కిషోర్‌కుమార్‌రెడ్డికి వేల మంది కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు.

# ఎన్నికల ఫలితాలపై ఆందోళనతో మహిళ మృతి

పోరుమామిళ్ల, జూన్ 4 ప్రభాతవార్త :
ఎన్నికల ఫలితాలపై ఆందోళనకు గురై గుండెపోటుతో మండలంలోని గిరినగర్‌కుచెందిన బొజ్జా బాలమ్మ మృతి చెందారు. మృతురాలు కూటమి బీజేపీ అభ్యర్థి రోశన్నకు స్వయానా చిన్నమ్మ కావడంతోఉదయం 10 గంటల సమయంలో టీవిలో ఫలితాలను చూస్తూ రోశన్న వెనుకంజలో ఉండడాన్ని చూసి ఆందోలనకుగురయ్యారని, అనంతరం గుండెపోటుకు గురికావడంతో ఆమెకు కడపకు తీసుకెళ్లేలోపు మరణించినట్లు కుటుంబ సభ్యులుతెలిపారు. మృతికి రోశన్న సంతాపం వ్యక్తం చేశారు.

# కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ హవా

## : బీజేపీ జిల్లా పార్లమెంటు కన్వీనర్ బొమ్మన



బద్వేలు , జూన్ 4 ప్రభాతవార్త : 2024 ఎన్నికలలో కేంద్రంలోను, రాష్ట్రంలోను బీజేపీ తన హవాను చాటిందనిమూడవసారి ముచ్చటగా నరేంద్రమోడీ ప్రధానమంత్రి పీఠమెక్కనున్నారని బీజేపీ జిల్లా పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు తెలిపారు. నరేంద్రమోడీహవా దేశమంతా చాటిందని ఈ ఎన్నికలలో వారి కృషి ఎనలేనిదని అంతేకాకుండా రాష్ట్రంలోకూడా బీజేపీతన సత్తాను చాటిందన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి సమిష్టి కృషిచేయడం వలన ఈరోజుఅత్యధిక స్థానాలు సాధించడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నసందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.బద్వేలులో కూడా బీజేపీకి ఓటర్లు మొగ్గు చూపారని కొన్ని అనుకోని పరిణామాలవలన ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీ ఓటు బ్యాంకు సొంతం చేసుకున్నదన్నారు.ఊహించని పరిణామాల దృష్ట్యా వైసీపీపై ప్రజలు తిరగబడ్డారన్నారు. హామీలు బలంగా ప్రజలపై పనిచేశాయన్నారు.బీజేపీ కడా రాష్ట్రంలో 8 మంది అసెంబ్లీ అభ్యర్థులు గెలవడం, ఎంపీలు కూడా మెజార్టీతో దూసుకెళ్లడం జరిగిందన్నారు.ఎట్టకేలకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడం జరిగిందన్నారు.

# బద్వేలులో కూటమి నాయకుల సంబరాలు



బద్వేలు అర్బన్ , జూన్ 4 ప్రభాతవార్త :
2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీకి మంగళవారం వెలువడిన ఎన్నికలఫలితాలలో ఊహించని విధంగా అత్యధిక స్థానాలు సాధించడంతో బద్వేలు పట్టణంలోని పలువురు టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా 5వ వార్డు గనమంతు రాజేష్,సన్నిబోయిన సుబ్బరాయుడు (గుజరాత్ యాదవ్),డాక్టర్ క్రాంతికుమార్, కొంకుల రవి, రామక్రిష్ణ, షరీఫ్, మహమ్మద్ , నాగభూషణం, వెంకటసుబ్బయ్య, సుధాకర్, నాగేంద్ర,అలంగీర్ బాష, జనసేన నాయకులు బసివి రమేష్,బీజేపీ నాయకులు పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి తో పాటు పలువురు టీడీపీ నాయకులు ఆంజనేయ స్వామి వద్ద 108కొబ్బరి కాయలు కొట్టి రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమపాలన కొనసాగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం బద్వేలు టీడీపీ యువనేత రితేష్‌రెడ్డిని గనమంతు రమేష్,సన్నిబోయిన సుబ్బరాయుడు(గుజరాత్ యాదవ్)లు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరివెంట పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి మొక్కు తీర్చుకున్న గ్రామస్తులు,



మైదుకూరు జూన్ 4, ప్రభాతవార్త :
మైదుకూరు ఎన్డియో కూటమి అభ్యర్థిగా భారీ మోజారిటితో పుట్టా సుధాకర్ యాదవ్ గెలిచిన సంధర్బంగా మైదుకూరు మునిసిపాలిటీ 1వ వార్డుకు చెందిన కేశిలింగాయపల్లె గ్రామస్తులు ఆగ్రామంలోని శ్రీ గంగమ్మ తల్లికి 101 టెంకాయలు కొట్టి మొక్కు బడి తంతు తీర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో 1వ వార్డు ఇంచార్జీ కేపి.ఎరికలయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

# మదనపల్లెలో అంబరాన్ని అంటిన టిడిపి సంబరాలు



మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :
సార్వత్రిక ఎన్నికల ఓట్ల ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ గెలవడం, మదనపల్లెలో ఎమ్మెల్యేగా షాజహాన్‌బాషా గెలిపొందడంతో టిడిపి, జనసేన కార్యకర్తలు జోరుగా సంబరాలు జరిపారు. మంగళవారం మద్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ప్రధాన కూడలిలో బాణసంచాపేల్చి కేకులు కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. అంతేకాకుండా జగన్ బాయ్..బాయ్ అంటూ పెద్దఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన షాజహాన్‌బాషా ఇంటిముందు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. మహిళా కార్యకర్తలు నృత్యాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. జనసేన నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తన అనుచర వర్గంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన షాజహాన్‌బాషాను కలసి స్వీట్లు పంచిపెట్టారు.

# మదనపల్లె జిల్లా వాదనే గెలిచింది

## జిల్లా కన్వీనర్ పిటిఎం శివప్రసాద్



మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :
మదనపల్లె జిల్లా వాదనే గెలిచిందని జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ తెలిపారు. మంగళశారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లెను జిల్లా చేయకుండా తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం జిల్లా కేంద్రాన్ని రాయచోటికి తరలించుకుపోయిన ద్రోహులకు ఈ ఎన్నికల గుణపాఠం జరిగిందన్నారు. మదనపల్లె జిల్లా కోసం 633రోజులు అవిశ్రాతంగా ఉద్యమం చేశామన్నారు. జిల్లా కలెక్టర్‌కు 2826 వినతిపత్రాలు ఇచ్చామన్నారు. అవి ఏవి పట్టించుకోకుండా వైకాపా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహిరంచడం వేల్ల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఉద్యమానికి అండగా నిలిచిన టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, షాజహాన్‌బాషాలను ఈ ఎన్నికల్లో ప్రజలు గెలిపించడం జరిగిందన్నారు.

# దువ్వూరులో టీడీపీ సంబరాలు

దువ్వూరు, జూన్ 04, ప్రభాతవార్త:
మైదుకూరు నియోజవకర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ విజయం సాధించడంతో మండల కేంద్రమైన దువ్వూరు, గుడిపాడు,కానగూడూరు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నడూ లేని విధంగా దువ్వూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి 3050లభించాయి. అలాగే మండల కేంద్రమైన దువ్వూరులో 8 పోలింగ్ కేంద్రాలలో 1850ఓట్ల మెజారిటీ తెలుగుదేశం పార్టీకి రావడంతో కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సాహాన్ని నింపింది.
అలాగే గుడిపాడు గ్రామంలోని అన్ని వర్గాలకు చెందిన నాయకులు వైకాపా వైపు మొగ్గుచూపిన మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గుడిపాడు గ్రామంలోసుమారు 160ఓట్ల మెజార్టీ టీడీపీ సాధించింది. గుడిపాడులో వైకాపాకు 400మెజార్టీ వస్తుందని వైకాపా నాయకులు ఆశించారు. అయితే అక్కడ తెలుగుదేశం పార్టీకి 160ఓట్లు మెజార్టీ రావడంతో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గుడిపాడు గ్రామంలో మెజార్టీ సాధించడంవిశేశం అని చెప్పవచ్చు. ఏది ఏమైన శాసనసభ ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందడంతో మండల టీడీపీ నాయకుల్లోనూ, కార్యకర్తల్లోనూనూతన ఉత్సాహాన్ని నింపింది.

# ఆదినారాయణ రెడ్డి గెలుపుపై సంబరాలు



ముద్దనూరు, జూన్ 04, ప్రభాతవార్త: ముద్దనూరు టౌన్‌లోని స్థానిక బీజేపి నాయకుడు కటిక మధుసూధన్ రెడ్డి గృహం నందు మండలంలోని నాయకులు, కార్యకర్తలు జమ్మలమడుగు బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డిగెలుపొందడంతో మంగళవారం నాడు ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం రంగులు, బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ ముద్దనూరు టౌన్, మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. 17191ఓట్ల భారీ మెజార్టితో గెలిపించిన ప్రతి ఒక్కరికి, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅబ్దుల్ ఖాదర్, వేల్పుచర్ల బాబు, కటిక భాస్కర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు సురేంద్రనాథ్ రెడ్డి, కటిక గుణవంత రెడ్డి, బదుగు సురేష్ మరియు టీడీపీ, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కొంత మంది వైకాపా నాయకుల తీరు కారణంగానే ఓటమి..



కడప కార్పొరేషన్, జూన్ 4, ప్రభాతవార్త:
రాజకీయమంటే ఒక విష వలయం అన్న అర్థం గోచరిస్తోందని వైఎస్.రాజశేఖరరెడ్డి కాలం నుంచి 3 సార్లు క్యాబినెట్ స్థాయి పదవులు అనుభవించినవారు సైతం 2024 ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటుకు పాల్పడ్డారని వైఎస్.జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక విలేకరులతో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల తరబడి రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి విధేయులుగా ఉన్న ఎందరో నాయకులను జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారన్నారు. అర్హత లేని వారికి పదవులు కట్టబెట్టడం కారణంగా చాలా మంది నాయకులు అసంతృప్తిగా ఉన్నారన్నారు. లబ్ధి పొందిన వారఉ మానరతం ప్రత్యర్థులకు కొమ్ము కాశారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో చాలా చోట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఓడించేందుకు వైసీపీ నాయకులే ప్రయత్నించడం అంతుపట్టని విషయంగా మారిపోయిందని తెలిపారు.

# రాష్ట్రంలో రాక్షస పాలనను

## అంతం చేసి అభివృద్ధి పట్టం కట్టిన ప్రజలు

## టిడిపి నేత గంగవరం ఆదినారాయణ రెడ్డి



ఖాజీపేట, జూన్ 04, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో విజయ దుందుభి మోగించింది అని రావులపల్లిటిడిపి నాయకులు గంగవరం ఆదినారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన ఫలితాల వెల్లడిలో పూర్తి మెజార్టీ రావడం ప్రజా ఘన విజయమని తెలుగుదేశం పార్టీ నేతబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాలు అంటూ నవ మోసాలు చేసి ప్రజలపై విపరీతంగా అధిక భారం, నిత్యావసరవస్తువులు పెంచి పేద బలహీన వర్గాల కుటుంబాలు సర్వనాశనం అయిపోయాయని గ్రామాలు అభివృద్ధి చెందలేదని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుకేసాధ్యం అని ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా శివరామిరెడ్డి, బొర్రా యోగి ఈశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నాగమణి రెడ్డి, నిత్యానందరెడ్డి, రావులపల్లెఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఓసూరు శ్రీకాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పోలీసులతో ఘర్షణ పడిన తెలుగు తమ్ముళ్లు

## - తెలుగు తమ్ముళ్ల సంబరాలను అడ్డుకున్న పోలీసులు







పులివెందుల, జూన్ 4, ప్రభాతవార్త ః

తెదేపా కూటమి కనీ, వినీ ఎరుగని రీతిలో సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో నియోజకవర్గ టీడీపీ నాయకులు భూమిరెడ్డి సాయిరెడ్డి, జిల్లా తెదేపా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డిల ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల వద్ద సంబరాలు చేయడానికి భారీగా తరలివచ్చారు. అయితే సంబరాలు చేసుకోకుండా అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి వారిని అడ్డుకోవడంతో తెగులు తమ్ముళ్లతో ఘర్షణ పడ్డారు. పూలంగల్ల సర్కిల్ వద్ద చేరుకుని తెలుగుదేశం విజయం సాధించిన సందర్భంగా పొట్టేలు కోసి సంబరాలు చేసుకోవాలని చూడగా 144 సెక్షన్ అమలులో ఉందని, కోవద్దని పోలసీఉలు అడ్డుకున్నారు. అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి తెదేపా నాయకులను ఒప్పించి వెనక్కు పంపించారు. దీంతో తెలుగు తమ్ముళ్లు జై చంద్రబాబు, జై తెలుగుదేశం, జై బీటెక్ రవి అంటూ నినాదాలు చేసి వెనక్కు వెళ్లిపోయారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఇంటి వద్ద ప్రధాన రోడ్డులో పొట్టేలు కోసి చంద్రబాబు చిత్రపటానికి రక్తాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. - టపాసులు పేల్చి, బైకు ర్యాలీలు చేస్తూ ః రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించడంతో ఆపద్ధర్మ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి ఇంటి వద్ద తెలుగు తమ్ముళ్లు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. తెదేపా సీనియర్ నాయకులు తెదేపా జెండాలు పట్టుకుని పట్టణ ప్రధాన వీధుల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా తెలుగు తమ్ముళ్లు ఏ మాత్రం పట్టించుకోకుండా సంబరాలు జరుపుకున్నారు. - వేంపల్లెలో ః పులివెందుల నియోజకవర్గ వేంపల్లె మండల నాయకుడు డాక్టర్ డి.వి.సుబ్బారెడ్డి తన హాస్పిటల్‌లో సంబరాలు చేశారు. టీడీపీ విజయాన్ని ఆంధ్రప్రదేశ్ సునామీని మిత్రులతో కలిసి కార్యకర్తలు, అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ నాయకులైన టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. - వీరపునాయునిపల్లెలో ః వీరాపునాయునిపల్లె మండలంలో టీడీపీ నాయకులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ హవా కొనసాగించడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రానికి చేరుకుని సంబరాలు చేసుకున్నారు. అలాగే కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి గెలవడంతో పెద్దసంబరాలు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

# చరిత్ర తిరగరాసిన ఆదినారాయణరెడ్డి

## - వరుసగా 4వ సారి గెలిచిన ఆది

జమ్మలమడుగు, జూన్ 4, ప్రభాతవార్త:

జిల్లాలో జమ్మలమడుగు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. 1951లో ఏర్పడిన ఈ నియోజకవర్గం నాడు మద్రాస్ రాష్ట్రంలో ఉండేది. తరువాత 1953లో మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరగడం, 1956లో ఆంధ్రప్రదేశ్‌గా అవతరించడం, 2014లో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విభజన కావడం వంటి పరిణామాలు జరిగినా జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం మాత్రం చెక్కు చెదరలేదు. 1952 నుంచి 2019 వరకు జమ్మలమడుగు అసెంబ్లీ బరిలో ఏ ఏ రాజకీయ పార్టీల ప్రతినిధులు గెలిచారు, వారి మెజార్టీ ఎంత? గెలిచిన వారికి ప్రత్యర్థులు ఎవరూ నేటి కాలపు ప్రజలకు తెలియజేయడమే ఈ కథనం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి సారి ఎన్నికలు 1952లో జరిగాయి. ఈ ఎన్నికలకు గాను 1951లో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడింది. జమ్మలమడుగు రాజకీయం మొదట జమ్మలమడుగు పట్టణంలోని బీసీ వర్గానికి చెందిన కుండా రామయ్యకు, రెడ్డి వర్గానికి చెందిన తాతిరెడ్డి పుల్లారెడ్డికి మధ్య ప్రారంభమైంది. 1952లో కుండా రామయ్య కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ తరుపున పోటీ చేసి జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన తాతిరెడ్డి పుల్లారెడ్డిని 9646 ఓట్లతో ఓడించడంతో జమ్మలమడుగు రాజకీయంలో కకుండా రామయ్య మొదటి ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచారు. ఇలా 1955లో జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థి అయిన తాతిరెడ్డి పుల్లారెడ్డిని 1615 ఓట్లతో 2వ సారి ఓడించారు. 1962లో తాతిరెడ్డి వంశానికి చెందిన నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థిఆ పోటీలో ఉన్న కుండా రామయ్యను 6423 ఓట్లతో ఓడించారు. 1967లో కుండా రామయ్య, తాతిరెడ్డి నరసింహారెడ్డిని 2104 ఓట్లతో ఓడించి 3వ సారి ఎమ్మెల్యేగా గెలిచారు. 1972లో నరసింహారెడ్డి చేతిలో 9108 ఓట్లతో ఓటమిపాలైనారు. అక్కడితో నియోజకవర్గంలో బీసీల చరిత్ర ముగిసింది. 1978లో జనతా పార్టీ తరుపున కొండాపురం మండలానికి చెందిన రామనాథరెడ్డి జమ్మలమడుగు మండలం గుండ్లకుంట గ్రామానికి చెందిన పొన్నపురెడ్డి శివారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేశారు. ఈ ఎన్నికలు ఈ రెండు కుటుంబాలకు కొత్తవే అయినా సీఎం రామనాథరెడ్డి కొత్త రూ.20ల నోట్లను పంచి 22874 ఓట్ల మెజార్టీతో శివారెడ్డిపై గెలిచారు. ఆయన పట్టు విడవక 1983లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డిని 17894 ఓట్లతో ఓడించి మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత 1985లో తెదేపాలో చేరి ఎన్టీఆర్ ప్రభంజనంలో మోరగుడి గ్రామానికి చెందిన బీసీ నేత పెద్ద చౌడప్పపై 57170 ఓట్ల మెజార్టీతో శివారెడ్డి గెలిచారు. ఇదే ఇప్పొటి వరకు అత్యధిక మెజార్టీగా ఉంది. 1989లో శివారెడ్డి తన ప్రత్యర్థి మైఖేల్ విజయ్ కుమార్‌ను 39320 ఓట్లతో ఓడించి 3వ సారి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారు. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో శివారెడ్డి కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. 1993 ఆగస్టు 7న గుండ్లకుంట శివారెడ్డిని దేవగుడి కుటుంబానికి చెందిన వారు పాత కక్షలు మనసులో పెట్టుకొని చంపడంతో తన వారసత్వంగా పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి (పీఆర్) 1994లో టీడీపీ తరుపున పోటీ చేసి దేవగుడి కుటుంబానికి చెందిన చదిపిరాళ్ల నారాయణరెడ్డిని 11506 ఓట్లతో ఓడించాడు. 1999లో కూడా పీఆర్ నారాయణరెడ్డిని కేవలం 357 ఓట్లతో ఓడించాడు. పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అటవీశాఖ, గృహ నిర్మాణశాఖ మంత్రి కూడా పనిచేశారు. దేవగుడి కుటుంబం 1994, 1999 ఎన్నికల్లో ఓడిపోవడంతో నారాయణరెడ్డి తన తమ్ముడైన సి.ఆదినారాయణరెడ్డిని లెక్చరర్ పదవికి రాజీనామా చేయించి 2004 ఎన్నికల్లో రామసుబ్బారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేయించగా ఆది 22693 ఓట్లతో పీఆర్‌ను ఓడించారు. అదే ఊపుతో 2009లో 7384 ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తరుపున, 2014 ఎన్నికల్లో 12167 ఓట్లతో వైసీపీ తరుపున పోటటీ చేసి రామసుబ్బారెడ్డిని ఓడించారు. జమ్మలమడుగు చరిత్రలో 2వ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా దినారాయణరెడ్డి చరిత్రలో నిలిచాడు. అయితే వైసీపీ నుంచి టీడీపీలోకి పోయి మంత్రి పదవి పొందారు. అప్పటి వరకు గుండ్లకుంట, దేవగుడి కుటుంబాల మధ్య పచ్చగడ్డి వేస్తే రగిలేలా ఉన్నా ఫ్యామిలీలు 2019 ఎన్నికల్లో ఒక్కటై ఎర్రగుంట్లకు



చెందిన డా.మూలే సుధీర్‌రెడ్డి చేతిలో టీడీపీ తరుపున పోటటీ చేసిన రామసుబ్బారెడ్డి 51941 ఓట్లతో ఓటమి పాలైనారు. శివారెడ్డి తరువాత అత్యధిక ఓట్లతో గెలిచిన వ్యక్తిగా సుధీర్‌రెడ్డి చరిత్రలో నిలిచాడు. ఏది ఏమైనా జమ్మలమడుగు నియోజకవర్గంలో 1952 నుంచి 2024 వరకు ఎమ్మెల్యేలు వరుసగా చూస్తే 1952, 1955, 1967లలో కుండా రామయ్య, 1962, 1972లలో తాతిరెడ్డి నరసింహారెడ్డి, 1978లో సీఎం రామనాథరెడ్డి, 1983, 1985, 1989 ఎన్నికల్లో పొన్నపురెడ్డి శివారెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా, 1994, 1999 ఎన్నికల్లో పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, 2004, 2009, 2014 ఎన్నికల్లో ఆదినారాయణరెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్న ఆది 2024లో కూడా 4వ సారి గెలవడంతో పోటీ చేసిన ప్రతి సారి గెలవడం జరిగింది.

## సంబరాల్లో టిడిపి,జనసేన,బిజేపినాయకులు



పెద్దమండ్యం జూన్ 4 ప్రభాతవార్త

తెలుగుదేవంపార్టీ ఘనవిజయం సాధించడంతో తెలుగుతమ్ముళ్ళు,కూటమిఅభ్యర్థులు కేక్‌కట్‌చేసి టపాకా యలుపేల్చి సంబరాలుజరుపుకున్నారు.టిడిపిమండల అధ్యక్ష్యుడు జిల్లావెంకటరమణ ఆద్వర్యంలోసంబరాలుమిన్నంటాయి.వైసీపిఅరాచకపాలన.దౌర్జన్యం.దోపిడీ.వేదింపులు,కక్షసాదిపులు వారినినిలువునా ముంచాయిఅన్నదిస్పష్టంగాతెలుస్తుంది.తంబళ్ళపలె ్లటికెట్ శంకర్‌కు కేటాయించివుంటే 50వేలమెజార్టీతో గెలిచి చంద్రబాబుకుగిఫ్ట్‌గా ఇచ్చేవారమని అన్నారు.ఈనియోజకవర్గానికి శనిగ్రహం లా దాసరిపల్లె జయచంద్రారెడ్డి దాపురించి టిడిపికూటమిని నిండాముంచాడని మండిపడా డరు.ప్రచారంలో కార్యకర్తలతో కలుపుకోనివెళ్ళకపోవడం ఓటమికిప్రధానకారణం.కనీసంగ్రామాల్లో ప్రచారంచేసి ఓటుఅడగకపోవడం,కూటమిని పట్టించుకోకపోవడం చివరినిమిషంలోడబ్బులుపంచక చేతులెత్తేయడంతో ఓటమితప్పనిసరిగా మారింది.మళ్ళీతంబళ్ళపల్లెఇంచార్‌జగా శంకర్‌ను కొనసాగించి తంబళ్ళపల్లెను అభివృద్ధిపథంలోనడిపిస్తామని అన్నారు.ఈసంబరాల్లో జనసేన.బిజేపి, తెలుగుతమ్ముళ్ళు సంబరాలు మిన్నంటాయి.

## జగన్‌మేలు ప్రజలుమరువలేదు....!

పెద్దమండ్యం జూన్ 4 ప్రభాతవార్త

వైసీపిప్రభుత్వం మీకుంటుంబానికి మేలుజరిగివుంటే ఓటువేయాలనిప్రతిప్రచారసభల్లో అభ్యర్థించిన విషయం తేలిసిందే.ఎంతవరకూమేలుజరిగిందో ప్రజలువైసీపికి ఓటురూపంలో తెలియచేశారు అన్నది స్పష్టంగాప్రజలు తీర్పుఇవ్వడం జరిగింది.పనికిమాలిన పథకాలు,,దోపిడిలుదౌర్జన్యాలు,కక్షసాధింపులతో పార్టీభూస్థాపితంకావడానికిముఖ్యకారణం.కూల్చివేతలతో ప్రారంభమైన వైసిపీపాలనను ప్రజలు కూకటివేళ్ళతోపెకళించేశారు.కనీసంప్రతిపక్షానికి కూడాఅర్హతకోల్పోడం దారుణం.వైసీపిఅరాచకాలే వారినిఘోరంగా ఓడించడం జరిగిందని ప్రజల్లోఆరోపణలువస్తున్నాయి.అయిదు సంవత్స రాలు ప్రజలు వైసీపిపాలనలో ఎంతనరకం అనుభవించారో మొత్తం ఓటురూపంలో ప్రజలువిరించినతీరుఅర్హతలేనిమంత్రివర్గం,అభివృద్ధిలేదు,ఉద్యోగంలేదు,పరిశ్రమలులేవు.అప్పులుచేసి రాష్ట్రాన్ని అధోగతిపాలుచేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దీనికిమూల్యం వైసీపిసర్కార్ జగన్‌భారీగా చెల్లించుకుంది.ఒక్కసారిఅవకాశంఇవ్వండి,తండ్రికన్నామించి పాలనఅందిస్తారని ఆశించి2019లోజగన్‌అనామఖులను నిలపినా గెలిపించారు.అదేతప్పు మళ్ళీచేయకుండాప్రజలు జాత్రపడ్డారన్నది స్పష్టంగా తెలుస్తుంది.కనుక రాష్ట్రంఅభివృద్ధిచెందాలన్నా జాబులురావాలన్నా,పోలవరంపూర్తి కావాలన్నా,రాజధానిఅమరావతి పూర్తికావాలన్నా,పరిశ్రమలురావాలన్నా బాబుఅధికారంలోకిరావాలని ప్రజలునమ్మి చంద్రబాబుకు భారీమెజార్టీతోపట్టంకట్టారన్నదిస్పష్టంగా తెలుస్తుంది.టిడిపిభారీ గెలుపుతో తెలుగుతమ్ముళ్ళు,జనసేన బిజేపినాయకులు టపాకాయలుపేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ప్రచారంచేయలేని అసమర్దుడు జయచంద్రారెడ్డి

పెద్దమండ్యం జూన్ 4 ప్రభాతవార్త


తవబళ్ళపల్లెలో అవలీలగా గెలవాల్సి న తెలుగుదేశంపార్టీలోకి ఒకశనిగ్రహంలా దాపురి ంచి శంకర్‌కుఅడ్డుపడి చంద్రబాబును నమ్మించిమోసంచేసిటికెట్టును చేజిక్కించుకుని ఓటమిచవిచూసిన దాసరపల్లెజయచంద్రారెడ్డి.దీంతోతెలుగుతమ్ముళ్ళు జయచంద్రారెడ్డిపై నిప్పులుకక్కుతున్నారు.శంకర్‌కే టికెట ఇచ్చివుంటే భారీగామెజార్టీసాధించి వుండేవారని కార్యకర్తలు,నాయకులు అసహనంవ్యక్తం చేస్తున్నారు.కనీస ం పూర్తిస్థాయిలోకూడా ప్రచారంచేయలేని అసమర్దుడు జయచంద్రారెడ్డి.ఇలాంటివారికి టికెట్ఇచ్చి నియోజకవర్గంను సర్వనాశనంచేశారని చంద్రబాబుపైనియోజకవర్గం ప్రజలు భగ్గుమని మండిపడుతున్నారు.కార్యకర్తలతోకాని,జనసేనకార్యకర్తలతో,బిజేపినాయకులతో కూడాచర్చించి వారితోకలసిపనిచేయించుకో కుండాపోవడం ఓటమికిప్రధాన కారణం.కనీసం కొండానరేంద్రకు అవకాశం ఇచ్చిఉన్నా భారీమెజార్టీతో గెలిచేవారని ప్రజలుఅంటున్నారు.వైసీపి ప్రతిఓటుకు రెండువేలుపంపిణీచేశారు.అదేటిడిపిఅభ్యర్తి చివరినిమిషంలో చేతులెత్తేసి రూపాయికూడా పంచకపోవడం. ప్రచారం నిర్వహించి ఓటుఅడగకపోవడమే ఓటమికి ముఖ్యకారణంగాతెలుస్తుందని సీనియర్ నాయకులు అంటున్నారు.ఇలాంటివారికిటిడిపి పార్టీనుండ తొలగించి సమర్దులైన నాయకులకు ఇంచార్జ్ బాద్యతలుఇవ్వాలని ప్రజలు కార్యకర్తలు నాయకులు కోరుతున్నారు.

# మదనపల్లె చేనేతకు బ్రాండ్ కల్పించాలి..

## వేలాది కుటుంబాల జీవనాధారం ఇక్కడే  మరో సిరిసిల్లగా వెలగాలంటున్న నేతన్నలు

మదనపల్లె, ప్రభాతవార్త :

పట్టుచీరలంటే మహిళలకు మక్కువే...రాష్ట్రంలో మదనపల్లె పట్టుచీరలంటే గుర్తుకు వస్తాయో గాని వాటి బ్రాండ్‌కు గుర్తింపు రాలేదు. ధర్మవరం, పొద్దుటూరు, వెంకటగిరి పట్టుచీరల కంటే మదనపల్లె చీరలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. కానీ పట్టుచీరలు పేరు వినగానే వెంకటగిరి, ధర్మవరం, కంచి వంటి పట్టణాల పేర్లు వినపడుతాయి. మదనపల్లె నీరుగట్టువారిపల్లెకు చెందిన పట్టుచీరలకు బ్రాండ్ లేకపోవడంతో బయట ప్రాంతాల్లో ప్రాధాన్యత తక్కువ అవుతుంది. రాష్ట్రంలోనే అత్యధిక మంది చేనేత వ్యాపారులు, కార్మికులు, చేనేత మగ్గాలు మదనపల్లెలోనే ఉన్నాయి. 60వేల మగ్గాలు, 85వేల మంది కార్మికులు, 7వేలమందికి పైగా వ్యాపారులు ఇక్కడ నివాసం ఉంటున్నారు. ఒక్కప్పుడు చేనేత మగ్గానికి ఎంతో ప్రాధాన్యత ఉండేది. వీటి ద్వారా తయారైన చీరలే బయట ప్రాంతాలకు ఎగుమతి చేసి అమ్మకాలు జరిపే వారు. ఎప్పుడైతే హ్యాండ్‌లూమ్, అధునాతనమైన యంత్రాలతో తయారు చేసిన పట్టుచీరలు మార్కెట్‌లోకి రావడంతో చేనేత మగ్గం రానురాను కుంటుపడింది. ఒక్కరోజుకు యంత్రాల ద్వారా పలు చీరలను తయారు చేసే సామర్థ్యం ఉంది. అదే చేనేత మగ్గంతో ఒక్కరోజుకు ఒక్క చీరకూడా తయారు చేయలేని పరిస్థితి ఉంది. అయినప్పటికి కార్మికులను ఎక్కువ మంది ఉంచి నీరుగట్టువారిపల్లెలో మగ్గాల ద్వారా రాత్రింబవళ్ళు చీరలను తయారు చేయడం జరుగుతుంది. మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లెలో వేలాది మంది కార్మికులు జీవనాదారం చేసుకొని జీవిస్తున్నారు. నాణ్యమైన ఒక్క చీరను తయారు చేయాలంటే మగ్గం నేసే వ్యక్తికి రూ.10నుంచి 30వేల వరకు ఖర్చు అవుతుంది. తయారైన చీరను లాభాలకు అమ్మాలి కాని నష్టాలకు అమ్మే పరిస్థితి ఏర్పడుతోంది. కారణం ముడిసరుకు ధరలు పెరగడం, ఎప్పటికప్పుడు తయారైన చీరలు అమ్మకాలు జరగకపోవడం వల్ల నష్టాలకు అమ్ముకోవాల్సి వస్తుంది. నేతన్నచే తయారైన చీరలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తే వీరు లాభాలు పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడి చేనేత కార్మికులు పోటీతత్వంకు దీటుగా రకరకాల డిజైన్లతో చీరలను తయారు చేయాల్సి ఉంది. ఒకే రకం కాకుండా పలు రకాలతో తయారు చేస్తే వినియోగదారులు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఇప్పుడున్న మార్కెట్‌లో చీరలు రంగురంగుల డిజైన్లతో ఆకట్టుకునేలా కార్మికులు మార్చుకోవాల్సి ఉంది. లేకపోతే ఇలాగే మరిన్ని నష్టాలు పొందాల్సి ఉంటుంది. ఇప్పటికే పలువురు అప్పులు పాలై మగ్గాలను నిలిపివేసి వేరే వ్యాపారులపై ఆధారపడుతున్నారు. గత పదేళ్లుగా చేనేత మగ్గం సంక్షభంలోకి వెళ్ళడంతో అప్పులు పాలై పలువురు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది.









మా చీరలకు బ్రాండ్ కల్పించాలి :- సువర్ణ సిల్క్‌హౌస్ వ్యాపారి మధునీరుగట్టువారిపల్లెలో తయారయ్యే చీరలకు ప్రత్యేకమైన బ్రాండ్, ధర ఉండాలి. బయట ప్రాంతాల్లో మా చీరలను మదనపల్లె చీరలుగా కొనుగోలు చేసేలా ప్రభుత్వం బ్రాండ్ తేవాల్సి ఉంది. అప్పుడే ఇక్కడ తయారయ్యే చీరలు బాగా అమ్మకాలు జరుగుతాయి. బయట ప్రాంతాల్లో తయారయ్యే చీరలు నాణ్యతగా ఉండవు. మా వద్ద నాణ్యతతో పాటు ఆకర్షిణీయంగా ఉంటాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. మదనపల్లె పట్టుచీరలకు పవర్‌లూమ్ దెబ్బ వెంటాడుతోంది. పెద్ద పెద్ద పట్టణాల్లో పవర్‌లూమ్ పరిశ్రమలు ఎక్కువుగా ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు వందల సంఖ్యలో చీరలను తయారు చేస్తారు. అదే మగ్గంతో అయితే చాలా తక్కువుగా తయారు చేసే అవకాశం ఉంది. కావున మాకు బ్రాండ్‌తో పాటు ధర కల్పించాలని వ్యాపారులు చెబుతున్నారు. ఏది ఏమైనా మదనపల్లె పట్టుచీరలకు బ్రాండ్ కల్పించి, మరో సిరిసిల్లాలా వెలగాలని ఆశిద్దాం..

7 ఎంపిఎల్.జెపిజి

# ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా వరద ఘనవిజయం

## వరద విజయంతో సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు

ప్రొద్దుటూరు, జూన్ 04, (ప్రభాతవార్త: ప్రొద్దుటూరు శాసనసభ్యులుగా ఆరవసారి నంద్యాల వరదరాజుల రెడ్డి 22,739 ఘన విజయం అందుకున్నారు. మంగళవారంజరిగిన ఓట్ల లెక్కింపు ఫలితాలలో తన సమీప ప్రత్యర్ధి వైసీసీ అభ్యర్ధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలోప్రొద్దుటూరు నియోజకవర్గంలో మొత్తం 2లక్షల 72 వేల ఓటర్లు ఉండగా అందులో రెండు లక్షల 855పోలయ్యాయి. ఎన్నికల లెక్కింపులో మొత్తం 20రౌండ్లు ఉండగాకేవలం వైసీపీ అభ్యర్ధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మూడు రౌండ్లలోనూ తన ఆధిక్యతను కనపరచగా మిగిలిన 17రౌండ్లలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి నంద్యాల వరదరాజుల రెడ్డిఆధిక్యతను కనబరిచారు. మొత్తం 20రౌండ్లకు గాను 22వేల 739ఓట్ల ఆధిక్యతతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు నంద్యాల వరదరాజుల రెడ్డికి ధృవీకరణ పత్రంఅందజేశారు. ప్రొద్దుటూరులో ఎంతో ఉత్కంఠగా కొనసాగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వరద విజయం సాధించడంతో అభిమానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలుఅంబరాన్ని అంటాయి. ధృవీకరణ పత్రాన్ని అందుకొని కడప నుండి ప్రొద్దుటూరు చేరుకున్న నంద్యాల వరదరాజుల రెడ్డికి జోరుగా వర్షంలో ఊరేగింపు చేస్తూ తెలుగుదేశంపార్టీ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నంద్యాల వరదరాజుల రెడ్డి తన గెలుపుకు కృషి చేసిన ప్రతి టిడిపి కార్యకర్తకు, అభిమానులకు,నాయకులకు మరీ ముఖ్యంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారంప్రొద్దుటూరు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




## బద్వేలు ఎమ్మెల్యేగా డాక్టర్ సుధ

## : 18 వేల పై చిలకు మోర్టీతో ఆధిక్యం

బద్వేలు, జూన్ 4 ప్రభాతవార్త :



బద్వేలు వైసీపీ ఎమ్మెల్యేగా డాక్టర్ సుధ గెలుపొందారు. ఉత్కంఠగా సాగిన పోలింగ్లోమొదటి రౌండ్నుంచి అత్యల్ప మెజార్టీ సాధిస్తూ వచ్చారు. ఒకానొక దశలో బీజేపీ అభ్యర్థి రోశన్నకు మెజార్టీ వస్తుందనికూటమి నాయకులు ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ 10వ రౌండ్ వచ్చేసరికి 9వేల మెజార్టీతో సుధ దూసుకెళ్లారు. ఈ మెజార్టీని ఇలాగే కొనసాగిస్తూ ప్రతి రౌండులో స్వల్ప మెజార్టీతో అయినా తన ఆధిక్యతను చాటుకుంటూముందుకెళ్లారు. దీంతో కూటమి శ్రేణులలో నిరాశ ఏర్పడింది. చివరి 20 రౌండు ఫలితాలు వెలువడే సరికివైసీపీ ఎమె ్మల్యే అభ్యర్థిగా 18,567 ఓట్లతో గెలుపొందారు. అయితే ఇందుకు సంబంధించి బద్వేలులో సంబరాలుజరుపుకోవాలన్నా తమ ప్రభుత్వం ఆధిక్యం కోల్పోవడంతో దీనిపై సంతృప్తి వ్యక్తం చేయలేకున్నారు. అయితే బద్వేలులో 2004నుంచి వైసీపీ ప్రభుత్వం తన పట్టు నిలుపుకుంటూ సత్తా చాటుకుంటుడడం విశేషం. జిల్లాలో 7 స్థానాలలో 2 స్థానాలు మాత్రమే వైసీపీ కైవసం చేసుకుంది. బద్వేలు, పులివెందుల లో గెలవడం జరిగింది.మొదటినుంచి జగన్ మోహన్రెడ్డి పులివెందుల తర్వాత బద్వేలుకు ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పడమే కాకుండావైఎస్ అభిమానులు , జగన్ అభిమానులు ఎక్కువగా ఉండడం వలన ఈ ఏరియాలో వైసీపీ హవా చాటింది.వైసీపీకి సింగిల్ డిజిట్ రావడంతో బద్వేలులో నాయకులు ఢీలా పడ్డారు. అనుకున్న స్థాయికన్నా మెజార్టీ వైసీపీకి

వచ్చినప్పటికీ సంబరాలు చేసుకోలేని దుస్తితి ఏర్పడింది. దీనిని బట్టి చూస్తే వైసీపీకి ఓటర్లు ఉన్నారనేది స్పష్టంగా అర్థమవుతోందిఇలాంటి పరిణామాల్లో కూడా డాక్టర్ సుధ గెలుపొందడం చూస్తుంటే నాయకులు, కార్యకర్తల సమిష్టికృషితోనే గెలుపొందారనిచెప్పవచ్చు.

## రాజంపేటలో 40 ఏళ్ల తర్వాత

# తిరగబడిన సెంటిమెంట్ ..!!

### రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా..

### రాజంపేట లో'టిడిపి కి షాక్ ..! వైసిపి అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి గెలుపు

రాజంపేట అర్బన్,జూన్ 4 ప్రభాతవార్త



రాజంపేటలో అధికారం సెంటిమెంట్ తిరగబడింది. ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారో రాష్ట్రంలో ఆ పార్టీ అధికారం లోకి రావడం పరిపాటిగా జరిగేది.41 ఏళ్ల తర్వాత సెంటిమెంటుకు బ్రేక్ పడింది. 1983లో కూడా ఇదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగా రాజంపేట అసెంబ్లీ సెగ్మెంట్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కొండూరు ప్రభావతమ్మ విజయం సాధించారు. తాజాగా రాష్ట్రంలో సునామీ విజయాన్ని నమోదు చేసిన తెలుగుదేశం పార్టీకి రాజంపేటలో షాక్ తగిలింది. చెత్త పోలింగ్ మేనేజ్మెంట్, ఆర్థిక వనరుల విషయంలో వైసిపి తో పోటీ పడలేక తెలుగుదేశం అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం చతికిల పడ్డారు. నియోజవర్గంలో ఓటుకు నోటు పంపిణీలోవైసిపి సక్సెస్ కావడం, కనీసం వారు ఖర్చు చేసిన సొమ్ములో సగం కూడా తెలుగుదేశం పార్టీ ఖర్చు చేయలేకపోవడం, పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం, నేతలమధ్య సమన్వయ లోపం,వైసిపి అభ్యర్థి అమర్నాథ్ రెడ్డికి తోడు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి కసితో పని చేయడం విజయం సాధించేందుకు కారణమైంది. దీనికి తోడు వైసిపి స్థాయిలో ప్రచారం చేయడంలో తెలుగుదేశం పార్టీ వెనుకబడింది. ఫలితంగానే అమర్నాథ్ రెడ్డి 7016 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. మూడు రౌండ్లు మినహా మిగతా 18 రౌండ్లలోను వైసిపి హవా కొనసాగింది. అందుకే సిద్ధవటం,ఒంటిమిట్ట, నందాలూరు,సుండుపల్లె, వీరబల్లి మండలాల్లో వైసిపికి ఆధిక్యత లభించింది. రాజంపేట మండలంలో మాత్రమే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాలసుబ్రమణ్యం కు మెజారిటీ వచ్చింది. ఇక రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో కూడా వైసీపీకే మెజార్టీ రావడం గమనార్హం. తెలుగుదేశం ఓటమి వెనుక తిలా పాపం తలా పిడికెడు అన్న చందాన పార్టీ అధినాయకత్వంతో సహా అందరూ కారకులే. అంతకంటే ముందు ఓటర్లు కూడా నోటు మాయలో పడి జరిగిన అన్యాయాన్ని మరచి తెలుగుదేశం ను ఓడించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో రాజంపేటకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా జనం మాత్రం వైసిపి కే జై కొట్టారు. అందుకే ప్రజలు కూడా ఐదేళ్లపాటు ప్రతిపక్షం అన్నట్లు భరించాల్సిందే.

## భారీ మెజారిటీతో కిషోర్కుమార్రెడ్డి గెలుపు

### చరిత్ర తిరగరాసిన నల్లారి



కుటుంబ సభ్యులు సహకారం మరువలేనిది

పీలేరు, జూన్ 04 ప్రభాతవార్తః అనుకున్న విధంగానే పీలేరు శాసనసభ్యునికిగా నల్లారి కిశోర్కుమార్రెడ్డి 25వేలకు పైగా భారీ మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు దవీకరణ పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని సభ్యులు అందరూ నా కుటుంబ సభ్యులతో సమానమేనని వారు చేసిన మేలు మరువ లేనిదని ఆయన అన్నారు. గత 10 సంవత్సరాలుగా పీలేరు నియోజకవర్గం వైసీపీ చేతిలో ఉండటంతో నియోజకవర్గం అభివద్ధి పూర్తిగా విస్మరించారని, గత 5 సంవత్సరాలుగా జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక అక్రమాలకు కొదవలేకుండా పోయిందని, రాబోయే కాలంలో పీలేరు నియోజకవర్గంలో అన్ని వర్గాల, అన్ని కులమతాలనాయకులతో , కార్యకర్తలతో కలిసి అభివద్దే ప్రధాన అంశంగా ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతంఃనియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలు మహిళలు వారి వారి గ్రామాల పరిధిలో పండుగ వాతావరనంలో టపాసాలు కాల్చడంతోపాటు సంబరాలు చేసుకున్నారు.

కిశోర్కుమార్రెడ్డి సొంత ఊరు నగిరిపల్లెలో కిశోర్కుమార్రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి ఆధ్వర్యంలో నూతన ఎమ్మెల్యేకు స్వాగతం పలకడానికి మహిళలు హారతులతో వివిధ రకాల కళారంగాలతో సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనప్పటికి అనుకున్న విధంగానే సుధీర్ఘ కాలం తరువాత పీలేరు నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురవేయడం హర్షించదగ్గ విషయమన్నారు.

### నియోజకవర్గ చరిత్రలో

# అత్యధిక మెజారిటీతో గెలుపు



పీలేరు, జూన్ 04 ప్రభాతవార్తః గత 30 సంవత్సరాలుగా గెలవని తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుని పీలేరు నియోజకవర్గప్రజలు చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన పీలేరు పులి నల్లారి కిషోర్కుమార్రెడ్డి గారికి పీలేరు జనసైనికుల తరఫునహదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ఆదేవదేవుని ఆశీర్వాదంతో కిషోర్కుమార్రెడ్డిగారు రాష్ట్ర మంత్రి వర్గంలో కూడా స్థానం సంపాదించుకోవాలని కోరుకుంటున్నామన్నారు. కిశోర్కుమార్రెడ్డి గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## రాజుపాళెం మండలంలో ఓటర్లు టిడిపి వైపే మొగ్గు

రాజుపాళెం, జూన్4, ప్రభాతవార్త.



మండలంలోని ఓటర్లు టిడిపి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి వైపు మొగ్గు చూపారు. మండల పరిధిలోని 15 గ్రామ పంచాయితీలలో 25146 ఓటర్లు ఉండగా 22859 మంది వారి ఓటును వినియోగించుకోగా 11227 ఓట్లు టిడిపి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కి రాగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి 10804 ఓట్లు వచ్చాయి దీంతో నంద్యాల వరదరాజులరెడ్డి 423 ఓట్లు మెజార్టి లబించినది. మండలంలో 12 గ్రామాలలో టిడిపికి 1510 ఓట్లు మెజార్టి రాగా 9గ్రామాలలో వైసిపికి 1087 ఓట్లు మెజార్టి వచ్చాయి దీంతో 423 ఓట్లు టిడిపి మెజార్టి దక్కింది వరదరాజులరెడ్డి 6వసారి ఎమ్మెల్యేగా ఎన్నిక అయ్యారు.ఈఎన్నికలలో మండలంలో టిడిపి మెజార్టి సాధించుటకు నాయకులు కార్యకర్తలు కృషిఎంతైనా ఉందని చెప్పవచ్చు.పలు గ్రామాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు రాష్ట్రంలో నియోజకవర్గంలో టిడిపి ఘనవిజయం సాధించటంతో ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు.

# చంద్రబాబును కలిసిన వేమన సతీష్



రాజంపేట అర్బన్,జూన్ 4 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును పార్టీ రాష్ట్ర కార్యదర్శి, తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్ బుధవారం కలిశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్నికల ఫలితాల అనంతరం చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఎన్నికల చరిత్రలో పార్టీ నూతన అధ్యాయాన్ని లిఖించిందని, ఎవరూ అందు దుకొలేని విజయాన్ని మీ నాయకత్వంలో అందుకున్నందుకు సంతోషంగా ఉందని సతీష్ పేర్కొన్నారు. సతీష్ తో పాటు మాజీ తానా అధ్యక్షుడు కోమటి జయరాం కూడా చంద్రబాబును కలిశారు.

–=

## రాముడు గెలుపుతో అభినందనల వెల్లువ

### - పార్టీ కార్యాలయం వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానులు



రాయచోటి, జూన్ 4, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గంలో పోటా పోటీగా సాగిన వైసీపీ, టీడీపీ ఎన్నికల కౌంటింగ్లో టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి గెలుపొందడంతో అభిమానులు వెల్లువెత్తారు. రాముడితో ఒక్క సారిగా రాయచోటి ప్రధాన రహదారులు కిక్కిరిసిపోయాయి. యువత అభిమానులు ఎక్కడ చూసినా రాయచోటిలో పండగ వాతావరణం నెలకొంది. అభిమానులు మాణాసంచా పేలుస్తూ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. మొదటి రౌండ్ నుంచి ఉత్కంఠ భరితంగా సాగిన కౌంటింగ్ అభ్యర్థుల్లో చెమటలు పుట్టించింది. చివరకు కూటమి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి సమీప అభ్యర్థి గడికోట శ్రీకాంత్రెడ్డిపై 3444 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శ్రీకాంత్రెడ్డి 4 సార్లుగా ఎమ్మెల్యేగా గెలుపొంది జిల్లా అభివృద్ధి చేసినప్పటికీ అంతేకాకుండా జిల్లాలను తెచ్చి రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసినప్పటికీ రాయచోటి ప్రజలు మండిపల్లి రాంప్రసాద్రెడ్డినే ఎన్నుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా రాయచోటిలోని మైనార్టీలతో పాటు చుట్టుపక్కల మండలాల్లోని ఓటర్లు కూడా ఒక్క సారైనా రాముడికి ఓట్లు వేసి గెలిపిస్తే తన పాలన కూడా చూద్దామనే నేపథ్యంలో రాముడిని గెలిపించారంటూ పలువురు చెప్పుకుంటున్నారు.

## మదనపల్లె

# ఎమ్మెల్యేగా షాజహాన్బాషా గెలుపు

మదనపల్లె, జూన్ 4 ప్రభాతవార్త :



మదనపల్లె ఎమ్మెల్యేగా షాజహాన్బాషా 7032ఓట్లుకు పైగా మెజార్టీతో గెలుపొందడం జరిగింది. మదనపల్లె చరిత్రలోనే రెండవ సారిగా ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పార్టీ వర్గాల్లో సంబరాలు జరిపారు. తొలుత షాజహాన్బాసా 2009లో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం జరిగింది. మళ్ళీ 2024లో జరగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండవ సారి గెలుపొందారు. నియోజకవర్గంలో ఆయనకు ప్రత్యేక అనుచర వర్గం ఉంది. పార్టీలకు అతీతంగా ఆయనకు ఆత్మీయ అభిమానం ఉంది. ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయనకు మంత్రి వర్గంలో స్థానం ఖాయమంటూ అనుచర వర్గాలు చెపుతున్నారు. క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు షాజహాన్బాషాకు ప్రత్యేక అనుచర వర్గం ఉంది. ఎన్నికల ప్రచారంలో కూడా ఆయన తనదైన శైలీలో ప్రచారం నిర్వహించి అందరి మన్ననలు పొందారు.

## నాలుగు దఫాలుగా గెలిచిన ఎమ్మెల్యే కొరముట్లను బురిడీ కొట్టించిన ఆరవ శ్రీధర్.

## కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డికే పట్టం,

రైల్వే కోడూరు జూన్ 4 ప్రభాతవార్త..



రైల్వే కోడూరు నియోజకవర్గం లో దాదాపు 25 సంవత్సరాలు ఏకధాటిగా ఎమ్మెల్యేగా పనిచేసిన విశేష అనుభవం కలిగిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను, రైల్వే కోడూరు నియోజకవర్గం ముక్కవారిపల్లె గ్రామ నివాసి సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన అరవ శ్రీధర్ మంగళవారం స్థానిక ఎన్నికల సమరంలో విజయ దుందుభి మ్రోగించి , రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలు పట్టం కట్టారు. ముఖ్యంగా ఉమ్మడి అభ్యర్థిగా ఎంపికైన అరవ శ్రీధర్ ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లెలో ఆయన గురువు ప్రముఖ పారిశ్రామికవేత్త, ముక్క ఫౌండేషన్ అధినేత, ప్రస్తుత తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. ఎట్టకేలకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పూర్తిస్థాయిలో ముక్కారూపానంద రెడ్డి కుటుంబ సభ్యులు భారం వేసుకొని ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా పూర్తిస్థాయిలో ఎన్నికల పోరాటంలో నిర్విరామంగా పనిచేసే తమ అభ్యర్థిని విజయవంతంగా గెలిపించుకుని, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు పట్టం కట్టారు. ముఖ్యంగా ముక్క రూపానంద రెడ్డి కుటుంబం తెలుగుదేశం పార్టీలో చేరి తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టి ఎట్టకేలకు 20 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను ఇటీవల జరిగిన ఎన్నికలలో ఆరవ శ్రీధర్ ను నిలబెట్టి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను మట్టికరిపించారు. ఐదు మండలాలలో తిరుగులేని విజయ బావుట ఎగరవేసి ఎట్టకేలకు తాను నమ్ముకున్న అభ్యర్థిపై కోట్లాది రూపాయలు వెచ్చించి, ఎట్టకేలకు అభ్యర్థిని గెలిపించుకుని రైల్వేకోడూరు నియోజకవర్గ కింగ్ మేకర్ గా ఆయన ఖాతాలో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకున్నారు.

# ఆంక్షలు ఉన్నా.. ఉప్పొంగిన అభిమానం

### - కూటమి గెలుపుతో విజయోత్సవ సంబరాలు

### - సమిష్టి కృషితోనే గెలుపు సాధించామన్న మండల నాయకులు

### - నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసిన పోలీసు శాఖ

చిట్వేలి, జూన్ 4, ప్రభాతవార్త: ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన రాష్ట్ర ప్రజలకు ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లే కూటమికి అత్యధిక మెజార్టీ చేకూరింది. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ మొదలు కొని పరిగెత్తిన కూటమి ఆధిక్యత ఏ కొంచెం కూడా తగ్గలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 175 స్థానాలకు గాను టీడీపీ 135, జనసేన 21, బీజేపీ 8 స్థానాల్లో నిలవగా వైసీపీకి 11 స్థానాలు మాత్రమే దక్కాయి. కాగా గత 15 సంవత్సరాలుగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో వరుసగా 4 సార్లు విజయవంతో నిలిచిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఈ ఎన్నికల్లో ఓటమి చెందడం కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ పెనగలూరు, పుల్లంపేట మినహా చిట్వేలి, కోడూరు, ఓబులవారిపల్లె మండలాల్లో ముందంజలో నిలిచి 14వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడంపై చిట్వేలి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోలీసు ఆంక్షలు ఉన్నప్పటికీ ఎవరికి ఇబ్బంది కలగకుండా తమ విజయోత్సవ సంబరాలను పెద్దఎత్తున విజయోత్సవ సంబరాలను పెద్దఎత్తున నిర్వహించారు. స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు, బాలు, రామాంజులు నాయుడు, కేకే చౌదరి, యువ నాయకులు కాకర్ల నాగార్జున, బాలు, రెడ్డయ్య, అడ్వకేట్ నాయిని బాలాజీ, సర్పంచ్ గుత్తి నరసింహా, జనసేన నాయకులు మాదాసు నరసింహా, ఎంపీటీసీ నానబాల నాగార్జున, బొంతల నాగేశ్వర, జిల్లా భాజనా కార్యనిర్వాహక సభ్యులు ఆకేపాటి వెంకటరెడ్డి, యువ పారిశ్రామికవేత్త నరేష్బాబు తదితరులు మాట్లాడుతూ ప్రజలు సంక్షేమంతో పాటు అభివృద్ధి కోరుకున్నారని, తెలివితో ఆలోచించి మార్పును కోరుకున్నారని ఇది శుభ పరిణామమని వారు తెలిపారు. రూపానందరెడ్డితో పాటు కస్తూరి విశ్వనాథ నాయుడు, బత్యాల చెంగలరాయులు, కూటమి నాయకుల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని వారు అన్నారు. కాగా జిల్లా విభజనతో పాటు సుధీర్ఘ సమస్యలతో అభివృద్ధికి నోచుకోని చిట్వేలి మండల ప్రజలకు ఇకనైనా పాలకులు ఏది అవసరమో గుర్తించి మంచి పాలన అందించే దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.



